
# చైతన్యం

– బాలశర్మ



ఆ రోజు ఆదివారం. వైజాగ్ స్టేషన్ ప్రయాణీకులతో కిటకిటలాడుతోంది. గోదావరి ఎక్స్‌ప్రెస్ ఎనౌన్స్‌మెంట్ వినిపిస్తోంది. గోదావరి ఎక్స్‌ప్రెస్ బయలుదేరడానికి ఐదు నిముషాలుండనగా హడావుడిగా స్టేషనుకి వచ్చాను. రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్ వెతుక్కుని ఛార్ట్‌లో పేరు చూసుకుని ట్రెయిన్ ఎక్కేసరికి ట్రెయిన్ బయలుదేరింది. లగేజ్ సర్దుకునే ప్రయత్నంలో వుండగా దభాలున చప్పుడు వినిపించింది. నా కళ్ళ ఎదుట పెద్ద బేగ్‌తో, సారీ

అనే మాటతో ఒక యువతి కనిపించింది. "ఈజ్ ఇట్ బెర్త్ నంబర్ 72" అనే ప్రశ్న అవునా కాదా అనే సంశయంతో చూసి "అఫ్ కోర్స్ ఇటీజ్ యువర్స్ బెర్త్. ప్లీజ్ బి సీటెడ్" అన్నాను. "థ్యాంక్స్" అని ఆ యువతి తన లగేజీని సర్దుకోవడంలో నిమగ్నురాల యింది. ఆమె రిలాక్సయ్యేసరికి అనకాపల్లి స్టేషన్ రానే వచ్చింది.

ఆమెకు, సుమారు పాతికేళ్ళుంటాయి.

గుండ్రని ముఖం, మంచి ముఖ వర్చస్సు. చూడడానికి చదువుకున్నదానిలా ఉంది. మరీ పట్టించి చూస్తే సభ్యతగా ఉండదని చూపు మరల్చుకుని నా రాతవైపు దృష్టిని మళ్ళించాను.

మిగతా పాసింజర్లు మాటల్లో పడ్డారు. వారి మాటలు నేటి రాజకీయ పరిణామాలు, సినిమాలపైనా సాగాయి.

మామూలుగా సాగే వివిధ రకాల వ్యాపారస్థులు తమ ప్రతిభను చూపిస్తూ చేసే వ్యాపారం ఒకవైపు. అదో రకమైన శ్రమ.

తల్లి కూతుళ్ళు అనిపించే ఇద్దరు స్త్రీలు "జననీ జన్మ భూమిశ్చ...", "ఎక్కడో దూరాన ఉన్నావు..." అనే పాటలను పాడుతూ ప్రయాణీకులకు దేశభక్తి, దైవభక్తి ప్రేరేపించేందుకు ప్రయత్నించి అడుక్కుంటున్నారు. కానీ ప్రయాణికుల్లో ఎలాంటి స్పందనా లేదు. ఎవరి గోల వారిది. నాకెదురుగా కూర్చున్న యువతి వాళ్ళకి డబ్బులిచ్చింది. నేను నా వంతు ఇచ్చాను.

నన్ను చూసిన ఆమె తెలుగులో "మీది ఎంతవరకు ప్రయాణం" అని అడిగింది.

ముక్తసరిగా "హైదరాబాద్" అన్నాను.

నా జవాబు వినగానే ఆమె ముఖం వికసించింది. తర్వాత మా సంభాషణ సాగింది.

"మరి మీరు ఎంతవరకు?"

"నేనూ హైదరాబాదే..."

"మీరేం చేస్తుంటారు?"

"నేను రైటర్‌ని"


"వెరీ ఇంటరెస్టింగ్. రచయితలంటే నాకు మహా ఇష్టం".

"అందుకు కారణం?"

"సమాజాన్ని మార్చేది వారే కదండీ!"

## మీడియాపై ప్రేమ నిప్పులు

తెలుగు చిత్రసీమలో తనకంటూ ఓ స్థానాన్ని ఏర్పరుచుకున్న కన్నడ భామ ప్రేమ ఈ మధ్య బెంగుళూరుకు చెందిన కాఫీ ప్లాంటర్ ఉత్తయ్య అనే వ్యక్తిని వివాహం చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. దీనితో ప్రేమ ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి మరీ ప్రెస్ రిపోర్టర్స్‌ను దూషించింది. నా కెరీర్ ఆరంభం నుంచి ఎవరో ఒకరితో ఎఫైర్ అంటగడుతున్నారు, పెళ్ళయితే ఇంతటి బిజీ షెడ్యూల్స్‌లో నటించగలనా అని మండిపడింది. దానిదేముంది సోనాలి బింద్రే నటించడం లేదు అని అడిగితే మాత్రం నాకు పెళ్ళికాలేదు. ఒకవేళ అయితే తప్పక అందరితో చెబుతాను అంది. ఇంతకీ ప్రేమకు సినిమా ఛాన్స్‌లు లేవన్న విషయం పాపం మనకు తెలియదనుకుంది.



"ఆహా! మీరేం చేస్తుంటారు?"

ఆమె వెంటనే సమాధానం చెప్పలేదు.

ఏం చెప్పాలా అన్న సందిగ్ధంలో పడ్డట్టుంది. మరి నేను బలవంతం పెట్టలేదు.

చీకట్లో కదులుతున్న లైట్లను చూశాను.

ఎదురుగుండా అన్నవరపు సత్యనారాయణ స్వామి.

దేవాలయం లైట్లతో మెరిసిపోతూ కనిపించింది.

నా ప్రమేయం లేకుండానే నా చేతులు భక్తిపూర్వకంగా నమస్కరించాయి. ఆమె కిటికీలోంచి చూసి నమస్కరించుకుంది.

"ఫర్వాలేదు. భక్తి కూడా ఉందే!" అన్న మాటను స్వగతంలో అనుకున్నా, పైకి వచ్చేసింది కామోసు ఆమె చెవిలో పడ్డట్టుంది.

ఆమె నవ్వుతూ "నిజంగానే భక్తి ఉంది సార్. ఇంతకుముందు నన్నో ప్రశ్నవేశారు. నేను సమాధానం చెప్పలేదు. కారణం ఏమై ఉంటుందా అన్న ఆలోచన మీ బుర్రని తొలిచేసి ఉంటుందే!" అనడిగింది.

"ఎందుకు? ప్రశ్న అడిగాను. చెప్పడం, చెప్పకపోవడం మీ ఇష్టంమీద ఆధారపడి ఉంటుంది."

"మీరు రైటర్ కాబట్టి, నా గురించి మీకు చెప్పదల్చుకున్నా. అది కథా వస్తువుగా మీకు పనికివస్తుందేమో. అదీ మీకు ఇబ్బంది లేకపోతేనే!"

"నో... నో... అలాంటిదేమీ లేదు. కానీ ఒక షరతు..."


"షరతా! అదేమిటి?"

ఆమె ముఖంలో గాభరా, వెయ్యి ప్రశ్నలు కనిపించాయి. ఆమె అడిగిన తీరు నాకు నవ్వు తెప్పించింది.

"వెరీ సింపుల్. మనిద్దరం కలిసి భోంచేయాలి. భోం చేస్తూ మీరు చెప్పాలి. నేను వినాలి. ఏవంటారు?"

నేనన్నదానికి ఆమె రిలాక్స్‌డ్‌గా నవ్వింది.

నేను వెంటనే క్యారియర్ విప్పాను. ఆమె తన





## మంచి చిత్రాలు

బక్కపల్చని భామ శిల్పాశెట్టికి మంచి సినిమాలు చెయ్యాలని ఉందట. అవి ఆర్ట్ చిత్రాలైనా, కమర్షియల్ చిత్రాలైనా పర్వాలేదు. కానీ నా క్యారెక్టర్ బాగుండాలి అంటోంది. ఇప్పటివరకూ గ్లామరస్‌గా యాక్ట్ చేసి చేసీ బోర్ కొట్టింది. ఇకపై మంచి నటిగా నన్ను నేను ప్రూవ్ చేసుకోవాలనుకుంటున్నాను అంటోంది.

పాకెట్‌ను విప్పింది.

ఇద్దరం భోజనాన్ని పేపర్ ప్లేట్లలో సర్దుకున్నాం.

ఆమె తినడానికి ప్రారంభిస్తూ "ముందు పరిచయం లేకుండా తన గురించి చెబుతుందేమిటా? అనుకుంటున్నారా?"

"అలాంటిదేమీ లేదు. మీలో రగులుతున్న ఆవేద, ఒంటరితనం, సమాజంపై మీకున్న భావాలు, నేను రైటర్నని తెలిసిన తర్వాత నాతో చెప్పాలని ఉబలాటం. అవునా?" అని ఆమె వైపు చూస్తూ అడిగాడు.

ఒక్క క్షణం నాతో చూపులు కలిపిన ఆమె ఒక్కసారి తల దించుకుని అవునన్నట్లు తలూపింది.

"తల్లీ కూతుళ్ళు పాట పాడుతూ వచ్చినపుడు వారికి మీరు డబ్బులిచ్చారుగా. సమాజంలో అభాగ్యుల పట్ల మీకున్న జాలి ఆ క్షణంలో తెలిసివచ్చింది. వారి పాటకు మీరు స్పందించిన తీరు, మీ జీవితంలో జరగకూడని సంఘటనలు జరిగి ఉంటాయని ఊహించాను".

"మీ ఊహ కరెక్టే. మీరు నా గురించి అడిగినప్పుడు ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో తెలియక తికమకపడ్డాను. అందుకే వెంటనే సమాధానం చెప్పలేకపోయాను. మీరు నన్ను అపార్థం చేసుకున్నారేమో!"

"లేదు" అంటూ పేపర్ ప్లేట్లని కిటికీలోంచి బయటకు విసిరేసి చేతులు కడుక్కునేందుకు టాయ్‌లెట్ రూంలోకి వెళ్ళాను. ఆమె కూడా నన్నునుసరించి బయట ఉన్న ట్యాప్ లోంచి వస్తున్న నీళ్ళను వాడుకుంది.

తోటి ప్రయాణీకుల్లో కొంతమంది కునికిపాట్లు పడుతున్నారు. మరికొంత మంది మరింత దగ్గరై వారి కుటుంబాల గురించి మాట్లాడుకుంటున్నారు.

మిగతావారు నిద్రావస్థలోకి జారుకున్నారు. మా బెర్త్‌లు బోగీ చివరన ఉన్నాయి కాబట్టి ఎవరికీ ఎలాంటి ఇబ్బందీ ఉండదు కనుక మా బెర్త్‌లో లైట్లు వెలుగుతూనే ఉన్నా ఆర్పే ప్రయత్నం చేయలేదు.

"మీ నిద్రను పాడు చేస్తున్నానేమో?" అని ఫార్మాలిటీగా అడిగింది. ఆ భావాన్ని అర్థం చేసుకున్న నేను "నో ఫార్మాలిటీస్. చెప్పండి".

ఆమె చెప్పడం ప్రారంభించింది.

"నా పేరు హృదయ. మాది శ్రీకాకుళం జిల్లాలో ఉన్న రాగోలు గ్రామం. మాది వ్యవసాయ కుటుంబం. మా నాన్నగారు విశ్వనాధం రైతైనా, నన్ను చదివించాలనే తాపత్రయం ఎక్కువగా ఉండేది" అన్నప్పుడు ఆమె కళ్ళల్లో నీళ్ళు నిండుకున్నాయి. వాటిని నాకు తెలీకుండా దాచిపెడదామని ప్రయత్నం చేసి ఆఖరుకి తుడుచుకుని నవ్వింది. ఆ నవ్వులో విరక్తి ఉంది. ఆమె మరలా చెప్పడం ప్రారంభించింది. "నా హైస్కూలు, ఇంటర్ చదువు శ్రీకాకుళంలోనే పూర్తయింది. కాలేజీ చదువులకు వైజాగ్ మధురవాడలో ఉంటున్న మా పిన్నింటికి పంపించారు.

అక్కడే నా గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాయి. ఆ గడచిన ఐదేళ్ళలో నాకు చీకూ చింతా అన్నవి ఏ కోశానా తెలీదు. మా నాన్నగారికి నన్ను ఉత్తమ విద్యావంతురాలిగానూ, ఆదర్శవంతురాలిగానూ మలచాలని నా ద్వారా సమాజంలో చైతన్యాన్ని తీసుకురావాలనే గాఢమైన కోరిక ఉండేది.

నాకు యూనివర్శిటీలో గోల్డ్‌మెడల్ వచ్చిందన్న వార్త మా గ్రామానికి చేరింది. నేను బయలుదేరి వస్తున్నాని ఉత్తరం రాసి, నేను మా గ్రామానికి వచ్చేసరికి ఎప్పుడూ బస్టాండుకి వచ్చే మా నాన్న రాలేదు. పని వొత్తిడి వల్ల రాలేకపోయారేమోననుకుని మా ఇంటివైపు నడవడం ప్రారంభించాను.

ఊరి వాతావరణంలో మార్పు, ఊరి జనం నా వైపు సానుభూతిగా చూసే చూపులు, ఎందుకో నా మనస్సు కీడును శంకించింది. మా ఇంటికి చేరేసరికి, మా ఇంటి తలుపులు బార్లా తెరిచి ఉండటం మా అమ్మ, నాన్నలు శవాలుగా వేలాడుతూ ఉండటం చూసి నాకు మతిపోయింది.

వెంటనే పోలీసు స్టేషన్‌కి పరుగెత్తి రిపోర్టు ఇద్దామనుకుంటే, అక్కడ నా ప్రయత్నం ఫలించలేదు. ఏం చెయ్యాలో తోచలేదు. ఊరి జన సాయంతో మా అమ్మకు, నాన్నకు చేయవలసిన కార్యక్రమాన్ని నేను చేశాను" అని వస్తున్న దుఃఖాన్ని పళ్ళ బిగువున ఆపుకుంది. కన్నీళ్ళు మాత్రం ధారాపాతంగా కురుస్తున్నాయి.

"కంట్రోల్ హృదయా!" అని ఏకవచనంతో చనువుగా అన్నాను. "నథింగ్ ఈజ్ ఇన్ అవర్ హాండ్స్. సారీ టు హియర్" అని అనునయంగా అనే సరికి నాకు కళ్ళతోనే కృతజ్ఞతలు చెప్పి కళ్ళు తుడుచుకుంది.

"జరిగిందేమిటో నాకు అర్థం కాలేదు. చుట్టుప్రక్కల వారితో ఆరా తీస్తే, మా నాన్నగారు నా చదువుల కోసం స్తోమతకు మించిన అప్పు చేశారని, అప్పు ఇచ్చిన గ్రామ పెద్ద ఎంతమంది చెప్పినా వినక నాన్నగారిని నానా మాటలని, అమ్మతో అసభ్యంగా ప్రవర్తించేందుకు ప్రయత్నించాడని తెలిసింది. ఆ అవమానాన్ని తట్టుకోలేని మా అమ్మా, నాన్నలు శవాలుగా మారారు. వాళ్ళ శవాలని చూసిన నేను షాక్

నుంచి తేరుకోలేకపోయాను. నాలో ఉన్న మానవత్వం రాక్షసత్వంగా మారింది. నాకు తెలియని ఆవేశం నాలో ఒక్కసారి విజృంభించింది. వెంటనే మా ఇంట్లో ఉన్న కత్తిపీటను తీసుకుని, గ్రామ పెద్ద ఇంటికి వెళ్ళాను.

నాకు ఎవరూ లేరన్న ధైర్యంతో, నాతో ఎగతాళిగానూ, అసభ్యంగానూ మాట్లాడాడు.

అంతే! ఇంకేం మాట్లాడకుండా ఆయన మెడపై ఒక్క వేటు వేశాను.

చస్తాడనుకున్న మనిషి బతికి, నన్ను జైల్లో తోయించాడు. ఇంకేఉంది? హత్యకేసు. కోర్టులో కేసు. శిక్ష వేసేందుకు సాక్షులుంటే చాలు. చట్టానికి నిజాలు అక్కర్లేదు. అటెంప్ట్ మర్డర్ అనే కేసు కింద నాకు శిక్ష వెయ్యడం జరిగింది. నా మనో పరిస్థితిని నేను నడుచుకున్న తీరును చూసి నన్ను జైలులో ఉంచారు. మా అమ్మ, నాన్న లేని లోటు నాలో నిర్లిప్తతగా చోటుచేసుకుంది. భవిష్యత్తు అంధకారమయింది. నా నడతను చూసి, ఐదేళ్ళకే నన్ను విడుదల చేశారు. కానీ నాకు మానసిక రుగ్మత నుంచి విముక్తి లభించలేదు. నేనేం చెయ్యాలో దిక్కుతోచక సతమతమవుతున్న సమయంలో ఫాదర్ ఎబినెజర్ గారితో పరిచయం కలిగింది. ఆయన నన్ను సేదదీర్చిన తీరు, నాకు మనోస్థైర్యాన్ని కలిగించిన తీరు జీవితంలో నలుగురికి ఉపయోగపడే విధంగా జీవించాలన్న స్ఫూర్తిని నేర్పించిన తీరు, నన్ను ఓ మనిషిగా, చైతన్యవంతురాలిగా మార్చాయి.

నలుగురికి ఉపయోగపడేలా అంటే ఎలా? ఏ రంగాన్ని ఎన్నుకోవాలి అనే ప్రశ్నలు నాలో మొలకెత్తాయి. నా మనోస్థితిని అర్థం చేసుకున్న ఫాదర్ నన్ను జర్నలిజంవైపు ప్రోత్సహించారు. ఆయన ప్రోద్బలం వల్లనే 'వనిత'లో కాలమిస్ట్‌గా మారగలిగాను" అని కాస్త ఊపిరి పీల్చుకుంది.

బాటిల్‌లోని నీళ్ళు తాగి వెనక్కి జాలగిలబడి రిలాక్సయ్యింది. ఆమె మదిలో ఎన్ని భావాలు? ఎంత మనోవేదన? నేను ఆమె గురించి వివరంగా రాయాలనుకున్నా. ఆమె విషయాలు ఆమె నోటంట వినడం, నా భావాలని నా మనస్సులో గుప్తంగా దాచుకున్నా. ఆమె టైం చూసుకుని "రెండున్నర అయింది. సారీ అండీ! అదేంటో మిమ్మల్ని చూసిన తర్వాత నా గురించి చెప్పాలనిపించింది. మిమ్మల్ని అనవసరంగా ఇబ్బంది పెట్టాను."

"నో ప్రాబ్లమ్" అని కళ్ళు మూసుకున్నాను.

ఆమె లైట్లను ఆపి నిద్రలోకి జారుకుంది.

నేను కళ్ళు మూసుకున్నా ఆమె పొందబోయే అవార్డు కార్యక్రమం, కవరేజ్ చెయ్యవలసిన తీరు, రైటప్‌ని ఎలా ప్రెజెంట్ చేయాలి అన్న విషయాలు నా కళ్ళముందే కదలాడుతున్నాయి. తెల్లవారగానే ఒకరినొకరు విష్ చేసుకుని కాలకృత్యాలను ముగించుకున్నాం.

స్టేషన్‌లో ట్రెయిన్ ఆగగానే, ఆమె వెళ్ళవలసిన చోటుకి ఆటో ఎక్కించి మా ఆఫీసుకి బయల్దేరాను.

సోమవారం సాయంత్రం, రవీంద్రనాథ్ హాలులో హడావుడిగా ఉంది. 'మంత్రిగారికి ఆహ్వానం, రచయిత్రి హృదయ గారికి అభివందనలు' అన్న బేనర్ చూసిన నాకు ఓ వింత అనుభూతి కలిగింది.

వేదికపైనే ఆమె. ప్రెస్ గ్యాలరీలో నేను. ఇద్దరం ఒకే వృత్తికి చెందినవారమే. అయినా మా ఇద్దరికీ ఎంత వ్యత్యాసం? ఆమె ప్రతిభ గురించి నిర్వాహకులు, ప్రశంసావర్షాలు కురిపించారు. మంత్రిగారు సైతం ఆమెను 'మహిళా లోకానికి మార్గదర్శకం' అని పొగిడారు. ఆ కార్యక్రమానికి వెళ్ళిన తరువాత నాలో కలిగిన భావాలను ఈ విధంగా రాసుకున్నాను.

## తలబిరుసు

*లగాన్ సినిమా హిట్ తరువాత గ్రేసీసింగ్ కళ్ళు నెత్తిమీద కొచ్చాయి. 'అర్‌మాన్', 'గం గాజల్' అనే రెండు చిత్రాల్లో గ్రేసీసింగ్ నటించింది. అవి రెండూ రిలీజ్‌కు రెడీగా ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రెస్ రిపోర్టర్స్ గ్రేసీను కలిసి మాట్లాడలనుకున్నారు. కానీ ఆమె మాత్రం తన తలబిరుసుతనంతో సమాధానాలు చెప్పడానికి నిరాకరించింది. దీనితో బాలీవుడ్ మీడియా గ్రేసీసింగ్‌కు వ్యతిరేకంగా తయార యింది.*

"ఒకనాడు

భావోద్రేకాలకు లోనయిన హంతకురాలు.

మరి ఈనాడు...

మహిళా జీవిత శైలిని, మహిళలను చైతన్యవంతురాలిగా చేయగలిగే రచయిత్రి.

తాను చైతన్యవంతురాలయింది కాబట్టే మహిళలను చైతన్యవంతులుగా మార్చగలుగుతోంది హృదయ.

హేట్స్ ఆఫ్ టు హర్!"

అని డైరీలో రాసుకుని పెన్ను మూస్తుండగా ఆమె ఒక్క ఉదుటున వేదిక నుంచి నా వద్దకు వచ్చింది.

"భలేవారండీ మీరు! ఇక్కడికి వస్తున్నట్లుగా చెప్పలేదే నాకు. మీరు లోతు మనుషులు సుమా!'

అలాగా పాపం. మీరు మాత్రం తక్కువ తిన్నారేంటి? మీ కథను మధ్యలో ఆపేశారుగాని ఇక్కడికి వస్తున్నట్లుగా నాకు చెప్పలేదుగా!"

"ఇద్దరం ఒకే వృత్తికి చెందినవాళ్ళం కనుక లోతు మనుషులం కదా!" అన్నాను.

ఆ మాటకి రిలాక్స్‌డ్‌గా నవ్వింది.

'చైతన్యవంతులుగా మార్చడంలో అందెవేసిన చేయి హృదయ' అనే కాప్షన్‌తో రాసిన రైటప్ సెన్సేషనల్ వార్తగా మారటం, మా ఎడిటర్ నన్ను ప్రశంసించడం మరచిపోలేని అనుభూతిగా నాకు మిగిలింది. ❋

